సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం • 24 • మే • 2023



డీఎస్పీ,పీపీలకు అభినందన

పోక్సో కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలు విధిస్తూ తీర్పు చెప్పడం ఆనందంగా ఉందని అనకాపల్లి జిల్లా ఎస్పీమురళీకృష్ణ అన్నారు. 8లో



క్షయ నివారణకు చర్యలు

మన్యంలో క్షయ వ్యాధి నివారణకు పూర్తి స్థాయి చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ జేడీ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. 8లో



చెట్టును ఢీకొట్టిన కారు

మారేడుమిల్లి మండలంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. 8లో

న్యూస్‌రీల్

ఏకలవ్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మారేడుమిల్లి : మారేడుమిల్లి, వై.రామవరం మండలాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్‌యిర్ ప్రవేశాలకు టెన్త్ ఉత్తీర్ణులైన ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు గిరిజన సంక్షేమశాఖ రంపచోడవరం డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారేడుమిల్లి కళాశాలలో ఎంపీసీ 17, బైపీసీ 11, హెచ్‌ఈపీ 9 సీట్లు, వై.రామవరం కళాశాలలో హెచ్‌ఈపీ 4 సీట్లు ఉన్నాయన్నారు. సీబీఎస్‌ఈ విధానంలో విద్యాబోధన ఉంటుందని, ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉందన్నారు. టెన్త్ మార్కులు అధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదని ఆయన పేర్కొన్నారు.

ఎటపాక పాలిటెక్నిక్‌లో కౌన్సెలింగ్ సెంటర్

• 29 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

ఎటపాక: స్థానిక ప్రభుత్వ ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపాల్ రామసత్యనారాయణ మంగళవారం తెలిపారు. పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ర్యాంకుల వారీగా కౌన్సెలింగ్‌కు రావాలన్నారు. ఈనెల 25 నుంచి ప్రాసెసింగ్ ఫీజు ఓసీ,బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.250 చొప్పున ఆన్‌లైన్‌లో చెల్లించాలని చెప్పారు. ఫీజు రసీదు, సర్టిఫికెట్స్ మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. జూన్ 6న కావాల్సిన బ్రాంచిలలో ఆప్షన్లు ఇచ్చుకోవాలని,7న ఆప్షన్ల మార్పు,9న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. మెకానికల్,సివిల్,ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ బ్రాంచీలలో బాలురతో పాటు గత ఏడాది నుంచి బాలికలకు కూడా అవకాశం కల్పించినట్టు తెలిపారు. చింతూరు,రంపచోడవరం, మారేడుమిల్లి,కూనవరం,వీఆర్‌పురం,ఎటపాక మండలాల విద్యార్థులు ఈకౌన్సెలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరుకు ఐటీఐలో ధ్రువపత్రాల పరిశీలన

అరకులోయ రూరల్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు వచ్చేనెల 6వ తేదీన సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ ట్రేడ్‌లకు దరఖాస్తు చేసుకున్న వారంతా ఒరిజనల్ ధ్రువపత్రాలతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని ఆయన కోరారు.

విరగ్గాసిన వాటర్ యాపిల్స్



అనంతగిరి: వాతవరణం అనుకూలించడంతో మండల కేంద్రంలోని ఓ ఇంటి వద్ద గల మొక్కకు వాటర్ యాపిల్స్ విరగ్గాశాయి.నాలుగు అడుగుల ఎత్తు ఎదిగిన ఈ మొక్కకు గుత్తులు గుత్తులుగా కాయలు కాయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. నాలుగేళ్లక్రితం మొక్కను నాటాగా, నాటిన ఏడాది నుంచే కాపు మొదలైందని రైతు తెలిపాడు. ఈ పళ్లు ఆరోగ్యానికి మంచివని వైద్యులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు విటమిన్ సి కలిగి ఉంటుందని, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ పెంచుతుందని, మధుమేహం, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో వాటర్ యాపిల్ మొక్కలు నాటేందుకు గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు.

ఎంఎస్‌ఎంఈ అవార్డులకు గడువు పెంపు

విశాఖ విద్య: మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్(ఎంఎస్‌ఎంఈ) జాతీయ స్థాయి అవార్డుల దరఖాస్తులకు ఈ నెల 31 వరకు గడువు పొడిగించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కేఎల్ఎస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయా రంగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి అవార్డుల కోసం ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. https://dashbord.msme.gov.in వెబ్‌సైట్ ద్వారా తగిన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలన్నారు. వివరాలకు 0891–2517942, 9420921175 సంప్రదించాలని సూచించారు.

కాడెద్దులు కొనేద్దాం

ఆధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నా గిరి రైతులు మాత్రం దుక్కి, దమ్ము పనులకు పశువులపై ఆధారపడటం ఆనవాయితీగా వస్తోంది. ఖరీఫ్ సీజన్‌కు ముందు వేలాది రూపాయలు వెచ్చించి వారపు సంతల్లో పశువులు కొనుగోలు చేస్తుంటారు. ఇందుకోసం ఎంత సొమ్మయినా వెచ్చిస్తారు. ప్రస్తుతం సీజన్ కావడంతో దుక్కి టెద్దుల కొనుగోళ్లతో సందడి నెలకొంది.

- దుక్కి పశువుల కొనుగోలుతో సందడి
- వారపు సంతల్లో భారీగా వ్యాపారం
- ఇతర జిల్లాల నుంచి తీసుకువస్తున్న వ్యాపారులు
- ఎంత ఖర్చయినా వెనుకాడని గిరి రైతులు



అన్నవరం వారపుసంతకు భారీగా తీసుకువచ్చిన దుక్కిటెద్దులు

సాక్షి,పాడేరు: ఖరీఫ్ పొలం పనులు ప్రారంభం కావడంతో మన్యంలోని గిరిజన రైతాంగమంతా దుక్కిటెద్దుల కొనుగోలుపై దృష్టి సారించింది. గత రెండు వారాల నుంచి మన్యంలోని అన్ని వారపుసంతల్లోను పశువులు అమ్మకాలు జోరందుకున్నాయి. విజయనగరం, ఒడిశా ప్రాంతాలకు చెందిన పశువుల వ్యాపారులు మేలు జాతి దుక్కి పశువులను వారపుసంతలకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. మన్యంలో అరకు, కించుమండ, సుంకరమెట్ట, హుకుంపేట, గుత్తులపుట్టు, జి.మాడుగుల, అన్నవరం వారపుసంతలకు అనుబంధంగా ప్రత్యేకంగా సంతలు ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఏటా మే, జూన్ నెలల్లో కొత్త పశువుల కొనుగోలు చేయడం గిరిజనుల ఆచారం.

భారీగా ధరలు

మన్యంలోని పశువుల సంతల్లో పశువుల ధరలు గణనీయంగా పెరిగాయి. మేలుజాతికి చెందిన బలిష్టమైన పశువులు సంతల్లో అందుబాటులో ఉండడంతో ధర పెరిగినప్పటికి గిరిజన రైతులు వెనుకాడకుండా వాటినే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసిన నాటి నుంచి పశువైద్యవిభాగం అసిస్టెంట్లు అందుబాటులో ఉంటూ గిరిజన రైతులకు అవసరమైన సహకారం అందిస్తున్నారు. వారి సూచనల మేరకు కొంతమంది దుక్కిటెద్దులను కొనుగోలు చేస్తున్నారు. చింతపల్లి మండలం అన్నవరంలో సోమవారం జరిగిన పశువుల సంతలో దుక్కిటెద్దులకు రికార్డు ధర నెలకొంది. ఒడిశా, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలోని వ్యాపారులు మేలుజాతి దుక్కి పశువులను అమ్మకానికి తీసుకువచ్చారు. గిరిజనులు పోటాపోటీగానే కొనుగోలు చేశారు. పశువుల జాతిని బట్టి జత రూ.40 వేల నుంచి రూ.70 వేల వరకు ధర పలికింది. జి.మాడుగుల, చింతపల్లి, జీకేవీధి మండలాల రైతులు భారీస్థాయిలో కొనుగోలు చేశారు.



రూ.20 వేలకు కొనుగోలు చేసిన దుక్కిటెద్దును ఇంటికి తీసుకువెళ్తున్న కోరాపల్లి గిరిజనులు

నడక ముఖ్యం



గిరిజన రైతులు సంతల్లో దుక్కులు, దమ్ముల నిమిత్తం పశువులను కొనుగోలు చేస్తుంటారు. మోపురంతోపాటు కండలతో బలిష్టంగా ఉన్న పశువులను ఎంచుకోవాలి. కొనుగోలు చేసేముందు వాటిని ముందుకు, వెనుకకు నడిపించాలి. నడకలో తేడాలు ఉంటే దుక్కి పనులకు ఇబ్బందిగా ఉంటుంది. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తున్న దుక్కిటెద్దుల సంరక్షణ విషయంలో అంతే జాగ్రత్తలు పాటించాలి. తమ సిబ్బంది సలహాలు, సూచనలు తీసుకోవాలి. – **రవికుమార్**, పశుసంవర్ధకశాఖ ఏడీ, పాడేరు

సకాలంలో జనన ధ్రువపత్రాలు



పెదబయలులో సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



మండల పరిషత్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

- జారీలో ఆలస్యం తగదు
- మండలానికి ఒక ఆధార్ సెంటర్
- కలెక్టర్ సుమిత్‌కుమార్

పెదబయలు: జనన ధ్రువపత్రాలు నోటరీ, అఫిడవిట్ లేకుండా ధ్రువపత్రాలు జారీ చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, మండల పరిషత్ సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెదబయలు మండలంలో 1200 జనన ధ్రువపత్రాలు అఫిడవిట్, నోటరీ లేకపోవడం వల్ల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నోటరీ, అఫిడివిట్ చేయించేందుకు గిరిజన ప్రాంతంలో అవగాహన లేకపోవడం, డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారికి ధ్రువపత్రాలు జారీ చేయడంతోపాటు పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన వెల్లడించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతీ చిన్నారికి ఆధార్ కార్డు ఉండాలని, ప్రస్తుతం పాఠశాలల్లో ప్రవేశాలకు ఆధార్ అవసరమని, లేకుంటే పథకాలు పొందేందుకు వీలుపడదన్నారు. మండలానికి ఒక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసకుంటున్నామని చెప్పారు. వారపు సంతల్లో కూడా మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటుచేసి వలంటీర్ల ఆధ్వర్యంలో నూరుశాతం ఆధార్ నమోదుకు ప్రణాళికపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బడిఈడు పిల్లలను చేర్పించాలి

జిల్లాలో బడిఈడు పిల్లలు ఇంట్లో కాకుండా బడికి చేర్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. వచ్చే నెల 12 పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయన్నారు. గ్రామాల్లో బడి ఈడు పిల్లలు ఉంటే వారికి అవగాహన కల్పించి బడిలో చేర్పించాలని, దీనిపై సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం పెదబయలు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు.రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల పరిషత్ వైస్ ఎంపీపీ కోరారు. దీంతో ఆయన అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాన్ని పరిశీలించారు. జెడ్పీ,మండల పరిషత్ నిధులు ఖర్చు చేయాలని సూచించారు. సరిపడకపోతే మరికొంత నిధులు మంజూరు చేస్తామని, పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ నెల 31తేదీలోపు ఓటర్ల నమోదు, మృతుల పేర్లు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ భాస్కరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి సంజీవరావు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చర్చ సుదీర్ఘం.. సమగ్రం!

- పలు అంశాలపై చర్చ
- ప్రశాంతంగా సాగిన జెడ్పీ సర్వసభ్య సమావేశం
- హాజరైన ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, విప్ ధర్మశ్రీ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, వేదికపై డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, విశాఖ, అనకాపల్లి జేసీలు

సాక్షి, విశాఖపట్నం: చాలా ఏళ్ల తర్వాత జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సుదీర్ఘంగా సాగింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనివిధంగా అనేక అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దాదాపు ఏడు గంటల పాటు ఈ సర్వసభ్య సమావేశం కొనసాగింది. సమావేశానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సహా పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. అజెండాలోని అన్ని అంశాలతో పాటు తమ ప్రాంతంలోని సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యమైన వాటిని సమావేశం దృష్టికి తీసుకొచ్చి, పరిష్కారానికి పాటుపడ్డారు. ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుకను స్థానిక రీచ్‌ల నుంచి ఉచితంగా తరలించుకునేందుకు అనుమతులివ్వాలని, వాటి పరిధులను స్పష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. పరవాడ పారిశ్రామిక ప్రాంతంలో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, సీఎస్సార్ నిధులతో అక్కడ ఒక అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అనకాపల్లి జేసీ జాహ్నవికి సూచించారు.

విద్యాశాఖకు అభినందనలు

తొలుత పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడు, ఐదు స్థానాల్లో నిలిచిన విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగానికి పెద్దపీట వేయడం, నాడు–నేడులో స్కూళ్లను రూపురేఖలు మార్చడం, తగినంత మంది టీచర్లను నియమించడం వంటికి ఉత్తమ ఫలితాలకు కారణమయ్యాయని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో టెన్త్ ఫలితాల్లో వెనకబాటుకు కారణాలు తెలుసుకుని వచ్చే ఏడాదికి మెరుగు పరచుకోవాలని సూచించారు. ఆ జిల్లాలో విద్యా బోధన ఎలా ఉందో తరచూ హైస్కూళ్లను పర్యవేక్షించాలని చైర్‌పర్సన్ సుభద్ర జెడ్పీటీసీలను కోరారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కొయ్యూరు జెడ్పీటీసీ నూకరాజు కోరారు. ఏజెన్సీలో కొత్త చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని, పాత వాటికి మరమ్మతులు చేయించాలని అల్లూరి జిల్లా జెడ్పీటీసీలు కోరారు. చోడవరం–పాడేరు ఘాట్‌రోడ్డు, భీమిలి–నర్సీపట్నం రోడ్లకు మరమ్మతులు చేయించాలని ఆ ప్రాంత జెడ్పీటీసీలు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఆ పనులు చేపడతామని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జాన్ సుధాకర్ తెలిపారు. సమావేశంలో విశాఖపట్నం జేసీ కేఎస్ విశ్వనాథన్, అనకాపల్లి జేసీ జాహ్నవి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌కు అభినందనల వెల్లువ..

సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. సమస్యలు, ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నారని పలువురు సభ్యులు కొనియాడారు.

కలెక్టర్ల గైర్హాజరుపై అసహనం

మంగళవారం నాటి సర్వసభ్య సమావేశానికి విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు, పాడేరు ఐటీడీఏ పీవో హాజరు కాలేదు. సభ్యుల ప్రశ్నలకు సమాధానాలివ్వాల్సిన, గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకోవలసిన కలెక్టర్లే హాజరు కాకపోవడం సరికాదని జెడ్పీ చైర్‌పర్సన్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే సర్వసభ్య సమావేశానికి వీరు హాజరు కానిపక్షంలో తనతో పాటు జెడ్పీటీసీలంతా బహిష్కరిస్తామని ప్రకటించారు. జెడ్పీ సమావేశం సమాచారాన్ని ముందుగా మీడియాకు తెలియజేయకపోవడంపై జిల్లా పౌర సంబంధాల అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సీఈవోను ఆదేశించారు. జూన్‌లో మూడు విడతల్లో జెడ్పీటీసీలకు బాపట్ల, సామర్లకోటల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని చైర్‌పర్సన్ సుభద్ర తెలిపారు. ఈ తరగతులకు జెడ్పీటీసీలు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

గంజాయి ముఠా అరెస్టు



నిందితులతో అదనపు ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్



సిబ్బందికి రివార్డు ఇస్తున్న అదనపు ఎస్పీ



గంజాయిని పట్టుకున్న సీలేరు పోలీసులు

- ఐదుగురిని పట్టుకున్న పోలీసులు
- మరో ఏడుగురు పరారీ
- రెండు వ్యాన్లు, కారు సీజ్
- రూ.2,55,250 నగదు స్వాధీనం
- నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందికి అభినందన

చింతపల్లి: ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న గంజాయి ముఠాను గూడెంకొత్తవీధి మండలం సీలేరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ తెలిపారు. దీనిలో భాగంగానే గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గూడెంకొత్తవీధి పంచాయతీ మాలిగుడకు చెందిన కొర్రా లైకున్ అలియాస్ లక్ష్మణ్, కొరపల్లికి చెందిన గంపరాయి నారాయణ, ముళ్లమెట్టకు చెందిన సాగిన గోపాలకృష్ణ, దొడ్డికొండకు చెందిన కొర్రా మోహన్ రావు, జి. మాడుగుల మండలం గన్నేరుపుట్టుకు చెందిన కిల్లో మధు తదితరులు ఒడిశాలో గంజాయి కొనుగోలు చేశారన్నారు. నర్సీపట్నం మీదుగా రాజస్తాన్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయన్నారు. ధారకొండకు సమీపంలోని మాయబజార్ జంక్షన్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేపట్టాయన్నారు. అదే సమయంలో వస్తున్న రెండు వ్యాన్లు, ఒక కారును తనిఖీ చేయగా 633 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. తమ బలగాలను చూసి వెనక్కి పోయేందుకు ప్రయత్నించగా అప్రమత్తమై ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారన్నారు. మరో ఏడుగురు తప్పించుకుని పరారయ్యారన్నారు. వీరి నుంచి 633 కిలోల గంజాయి, రూ.2లక్షల 55వేల 250 నగదు, ఐదు మొబైళ్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశామని, గంజాయితో పట్టుబడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. గంజాయి కేసుల్లో నిందితుల ఆస్తులు కూడా జప్తుచేస్తామని ఆయన హెచ్చరించారు.

పోలీసు సిబ్బందికి రివార్డు

గంజాయి రవాణా సమాచారం ముందుగానే తెలుసుకొని ముఠాను పట్టుకున్న ఆరుగురు పోలీసులకు చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ సమావేశంలో చింతపల్లి, జీకే వీధి సీఐలు రమేష్, అశోక్‌కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

- ఉమ్మడి విశాఖ జిల్లాలో 100 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 63,159 మంది విద్యార్థులు

విశాఖ విద్య: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి జూన్ 1 వరకు పరీక్షలు జరుగనున్నాయి. మొదటి, రెండో సంవత్సరం కలిపి విశాఖ జిల్లాలో 40,986 మంది, అనకాపల్లిలో 16,807 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 5,366 మంది విద్యారులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో మొత్తం 63,159 మంది పరీక్షలు రాయనున్నారు. విశాఖ జిల్లాలో 62, అనకాపల్లిలో 25, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అడ్వాన్స్‌డ్ పరీక్షలకు కూడా జంబ్లింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుకున్న హాల్ టికెట్‌తో పరీక్షకు హాజరయ్యే అవకాశం కల్పించారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ: సప్లిమెంటరీ పరీక్షలకు సైతం ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. విద్యార్థుల సౌకర్యార్థం బస్టాండ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు. హాల్ టికెట్‌తో విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. మాస్‌కాపీయింగ్‌కు అవకాశం లేకుండా అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా ఆరు ఫ్లయింగ్, ఆరు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. అన్ని కేంద్రాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచారు.

జూన్ 5 నుంచి ప్రాక్టికల్స్

మొదటి సంవత్సరం మానవీయ విలువలు పరీక్ష జూన్ 2న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు విద్యార్థులు చదువుకున్న కాలేజీల్లోనే రాయాల్సి ఉంటుంది. పర్యావరణ విద్య జూన్ 3న ఉంటుంది. ప్రయోగ పరీక్షలు జూన్ 5 నుంచి 9 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను కాలేజీ ప్రిన్సిపాళ్లకు సమాచారం ఇవ్వనున్నట్లు ఆర్ఐవో ఉమారాణి తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు.

బదిలీలకు దరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం : గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర నాల్గోవ తరగతి సిబ్బంది బదిలీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆ శాఖ రంపచోడవరం ఉప సంచాలకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 తేదీ వరకు సాయంత్రం 5 గంటల లోపు రంపచోడవరంలోని తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వారిచే రుపొందించబడిన నమూనాలో మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గత నెలాఖరుకు ఐదేళ్ల స్టేషన్ సర్వీసు పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఉప సంచాలకులు సూచించారు.

పలు రైళ్లు రద్దు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ కేకే లైన్‌లో జరుగుతున్న ప్రి నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల నిమిత్తం ఈ మార్గంలో నడిచే పలు రైళ్లు ఆయా తేదీల్లో రద్దు చేస్తున్నట్లు సీనియర్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. విశాఖపట్నం–కిరండూల్(18514) నైట్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు, కిరండూల్–విశాఖపట్నం(18513) నైట్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు, విశాఖపట్నం–కిరండూల్ (08551) పాసింజర్ స్పెషల్ ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు, కిరండూల్–విశాఖపట్నం(08552) పాసింజర్ స్పెషల్ ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు రద్దు చేశారు. అలాగే విశాఖపట్నం–కోరాపుట్ (18512) ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 26, 29 తేదీల్లోను, కోరాపుట్–విశాఖపట్నం(18511) ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 27, 30 తేదీల్లోను, విశాఖపట్నం–కోరాపుట్ (08546) పాసింజర్ స్పెషల్ ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు, కోరాపుట్–విశాఖపట్నం(08545) పాసింజర్ స్పెషల్ ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు, విశాఖపట్నం–రాయ్‌పూర్(08528) పాసింజర్ స్పెషల్ ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు, రాయ్‌పూర్–విశాఖపట్నం(08527) పాసింజర్ స్పెషల్ ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు రద్దు చేశారు.



క్లుప్తంగా

రాష్ట్రాభివృద్ధికి సీఎం నిరంతర కృషి


మాట్లాడుతున్న ఎంపీపీ

కొయ్యూరు: రాష్ట్రాభివృద్ధికి సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. సీఎం కృషి ఫలితంగా ఏపీ విభజన సమయంలో ఏర్పడిన రెవెన్యూ లోటు రూ.10,461 కోట్లను కేంద్రం విడుదల చేసిందని చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వ పాలకులు ఈ నిధులను రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

చెట్టును ఢీకొట్టిన కారు

- అదుపుతప్పి ప్రమాదం
- ముగ్గురికి తీవ్ర గాయాలు

మారేడుమిల్లి : మండలంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. డొంకరాయి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు కారులో రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి బుధవారం స్వగ్రామానికి బయలుదేరారు. స్థానిక చీకటి మలుపు వద్దకు వచ్చేసరికి కారు అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న అస్మద్‌నిషా, సిద్ధుబాబు, అహ్మద్‌నీషాకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి 108లో రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మినీ జాబ్ మేళాలో 65 మందికి ఉద్యోగాలు

తుమ్మపాల: రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 65మందికి ఉద్యోగాలు లభించాయి. మొత్తం 185 మంది హాజరయ్యారు. ర్యాండ్‌స్టాడ్, స్మైలెక్స్, హనర్, శ్రీరామ్, సీఈటీసీ కంపెనీల ప్రతినిధులు వచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చాముండేశ్వరరావు చెప్పారు. పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్, డిప్లొమా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పలు కంపెనీల అంగీకారంతో కళాశాలలోనే ఇంటర్వ్యూల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

విద్యాశాఖలో బదిలీల కోలాహలం

నేటి నుంచి దరఖాస్తుల ప్రక్రియ
- ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాతిపదికగా బదిలీలు
- 5 వేల మంది ఉపాధ్యాయులకు అవకాశం
- బడి తెరిచే రోజుకు ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు


విశాఖలోని డీఈవో కార్యాలయం

విశాఖ విద్య : జిల్లా విద్యాశాఖలో బదిలీల కోలాహలం మొదలైంది. బదిలీ కోరుకునే వారు, తప్పనిసరి బదిలీల జాబితాలో ఉన్న ఉపాధ్యాయులు బుధవారం నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం, ఈసారికి ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలకు అవకాశం కల్పించటంతో సొంత గ్రామాలు, వాటి సమీప పాఠశాలలకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు ఉవ్విళ్లూరుతున్నారు. బడులు తెరిచే నాటికి బదిలీల ప్రక్రియ ముగించేలా విద్యాశాఖాధికారులు షెడ్యూల్ ప్రకటించటంతో విద్యా సంవత్సరానికి ఎటువంటి ఆటంకం ఉండదని ఉపాధ్యాయ వర్గాలు అంటున్నాయి. ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయనేది అప్పుడే ఆరా తీస్తున్నారు. తమకు వచ్చే పాయింట్ల ఆధారంగా ఏ స్కూల్లో చోటు దక్కుతుందోననే లెక్కలు వేసుకుంటున్నారు. ఏ ఇద్దరు ఉపాధ్యాయులు కలిసినా, ఇదే విషయమై చర్చించుకుంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని కేడర్లు కలిపి సుమారు 5 వేల మందికి స్థాన చలనం కలిగే అవకాశం ఉందని అంచనా.

పారదర్శకంగా బదిలీలు

టీడీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీలు అంటే అదో పెద్ద ప్రహసనంగా సాగేది. నాయకులు, ప్రజా ప్రతినిధుల సిఫార్సులకే పెద్ద పీట వేసేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బదిలీల్లో పారదర్శకతకు పెద్దపీట వేసింది. పైరవీలకు ఆస్కారం లేకుండా అంతా ఆన్‌లైన్ విధానంలోనే బదిలీలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు ఇంట్లో నుంచే ఆన్‌లైన్ ద్వారా బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక ఇంట్లో ఉండే బదిలీ ఉత్తర్వులు అందుకునే అవకాశాన్ని కల్పించారు.

ఖాళీల సేకరణకు కసరత్తు

బదిలీల ప్రక్రియ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నిర్వహిస్తున్నందున, విశాఖపట్నం డీఈవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. కేడర్ల వారీగా ఖాళీలను సేకరిస్తున్నారు. దీనిపై ఉప విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి జాబితాలను తీసుకుంటున్నారు. బదిలీ దరఖాస్తు సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా, జిల్లా మెడికల్ బోర్డుచే ధ్రువీకరించిన లేటెస్ట్ సర్టిఫికెట్‌ను జత చేయాలని ముందుగానే వివరిస్తున్నారు. అదే విధంగా స్పౌజ్ విషయంలో పూర్తి స్థాయి పరిశీలన చేయనున్నారు.

షెడ్యూల్ ఇలా..
- 24 నుంచి 26 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- 25 నుంచి 27 వరకు ధ్రువపత్రాల పరిశీలన
- 28 నుంచి 29 వరకు ప్రొవిజనల్ సీనియార్టీ జాబితాల ప్రదర్శన
- 30న సీనియార్టీ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ
- 31, జూన్ 1న అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం
- జూన్ 2, 3 తేదీల్లో తుది సీనియార్టీ జాబితా వెల్లడి
- 4న కేడర్ల వారీగా ఖాళీల ప్రదర్శన
- 5, 6 తేదీల్లో హెచ్ఎంలు, 5 నుంచి 7 వరకు స్కూల్ అసిస్టెంట్లు, 5 నుంచి 8 వరకు సెకండరీ గ్రేడ్ టీచర్లు వెబ్ ఆప్షన్లకు గడువు
- 9న హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, 9 నుంచి 11 వరకు ఎస్జీటీల బదిలీ ఉత్తర్వులను ఆన్‌లైన్‌లో ఉంచనున్నారు.

జీసీసీ హమాలీల ఆందోళన


గూడెంకొత్తవీధి జీసీసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు

గూడెంకొత్తవీధి: తమ సమస్యల పరిష్కారం కోసం జీసీసీ హమాలీలు మంగళవారం ఆందోళన చేశారు. విధులను బహిష్కరించి స్థానిక జీసీసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.2022 జనవరిలో పెరిగిన కూలీ ధరలను అమలు చేయాలని, 13నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో హమాలీల సంఘం నాయకులు సత్తిబాబు, చిట్టిబాబు, పండు, కిషోర్, రాజుబాబు పాల్గొన్నారు.

అడ్డతీగల: తమకు బకాయిపడిన 13 మాసాల ఎరియర్స్ సొమ్మును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అడ్డతీగల జీసీసీ బ్రాంచి స్టాక్ పాయింట్ పరిధిలో పనిచేస్తున్న హమాలీలు మంగళవారం నుంచి సమ్మెకు దిగారు.దీంతో అడ్డతీగల జీసీసీ బ్రాంచి స్టాక్ పాయింట్ నుంచి గంగవరం,అడ్డతీగల మండలాలతో పాటు వై.రామవరం మండలంలోని దిగువ ప్రాంతంలో కొన్ని రేషన్ దుకాణాలు,అంగన్‌వాడీ సెంటర్లకు సరకుల రవాణా నిలిచిపోయింది. 2022 జనవరి నుంచి క్వింటాల్‌కి రూ.3 నగదు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పెంచిన ఎరియర్స్ సొమ్మును విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారని హమాలీలు ఆరోపించారు. దసరాకు ప్రతి హమాలీకి మూడు జతల చొప్పున దుస్తులు ఇవ్వాలని పౌరసరఫరాలశాఖ ద్వారా జీవో విడుదల అయినా వాటిని అధికారులు అందజేయడం లేదని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పట్టామని వారు తెలిపారు.

కొయ్యూరు: బకాయిలు చెల్లించాలని కోరుతూ జీసీసీ హమాలీలు మంగళవారం స్థానిక గొడౌన్ వద్ద ఆందోళన చేశారు. బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని వారు చెప్పారు.

జి.మాడుగుల: పాడేరు, రంపచోడవరం జీసీసీ డివిజన్ల పరిధిలో జీసీసీ ఎంఎల్‌సీ మండల పాయింట్ల వద్ద రేషన్ ఎగుమతి దిగుమతులు చేస్తున్న హమాలీలకు 13నెలల బకాయిలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి.పండుబాబు కోరారు. స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద మంగళవారం హమాలీలు ధర్నా చేశారు. ఈకార్యక్రమంలో హమాలీ కార్మికులు కె.బాబూరావు, కె.సత్తిబాబు, కె.శ్రీనుబాబు, బుజ్జిబాబు, సురేష్, సుమన్, త్రినాథ్, కిశోర్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో మెరిసిన తురువోలు బిడ్డ

- 469వ ర్యాంకు సాధించిన హేమంత్
- ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు


హేమంత్

చీడికాడ: మండలంలోని తురువోలు గ్రామానికి చెందిన హేమంత్ సివిల్స్‌లో 469 ర్యాంకు సాధించడం పట్ల బంధువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన బొడ్డు సత్తిబాబు, బాల దంపతులు ఉద్యోగరీత్యా విశాఖలో స్థిరపడ్డారు. సత్తిబాబు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి కాగా బాల ప్రొఫెసర్. వీరి కుమారుడు హేమంత్ ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు శివశివానీ పాఠశాలలోను, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కేకేఆర్ గౌతమ్ పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్ విజయవాడలోని చైతన్య కళాశాలలో పూర్తి చేశాడు. ముంబై ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యాడు. మంగళవారం వచ్చిన సివిల్స్ ఫలితాల్లో ఆలిండియాలో 469 ర్యాంకు సాధించాడు. తమ ఊరు బిడ్డ సివిల్స్‌లో ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హేమంత్ తమ్ముడు హరి గౌహతి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నారు.

వైద్యుల నియామకం కోసం 26న ఇంటర్వ్యూలు

మహారాణిపేట: ఆంధ్రా మెడికల్ కాలేజీలోని 26 డిపార్టుమెంట్లలో సీనియర్ రెసిడెంట్లు (వైద్యులు) నియామకం కోసం ఈనెల 26న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిబాబు తెలిపారు. డిపార్టుమెంట్ల వారీగా ఖాళీలు, దరఖాస్తు ప్రొఫార్మా కోసం www.amc.edu.in వెబ్‌సైట్‌లో సందర్శించవచ్చన్నారు. వివరాలకు 9848314843 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

కేజీహెచ్ సూపరింటెండెంట్‌కు అస్వస్థత

మహారాణిపేట: కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ అస్వస్థతకు గురయ్యారు. సోమవారం విధి నిర్వహణలో ఉండగా ఛాతీలో నొప్పి రావడంతో కేజీహెచ్ హృద్రోగ విభాగంలో పరీక్షలు నిర్వహించారు. అనంతరం కేర్ ఆస్పత్రికి తరలించి పరీక్షలు చేపట్టారు. ఈనెల 29వ తేదీ వరకు ఆయన సెలవు పెట్టారు. దీంతో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ రాధాకృష్ణ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు.

వలంటీర్‌కు విద్యుదాఘాతం


విద్యుత్ షాక్ గురైన వలంటీర్ దేవ

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ పంచాయతీ కేంద్రానికి చెందిన వలంటీర్ జి.దేవ మంగళవారం విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. బరడ పంచాయతీ సోలగంపుట్టు గ్రామంలో తన బంధువుల ఇంటి వద్ద జరుగుతున్న శుభకార్యానికి వెళ్లాడు. శుభకార్యానికి వేసిన టెంట్‌ను తొలగించే ప్రయత్నంలో ఇరెన్ పోల్ విద్యుత్ వైర్లకు తాకి దేవ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.స్పృహ కోల్పోయిన అతనిని కుటుంబ సభ్యులు లబ్బూరు పీహెచ్‌సీకి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉంచారు.

జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం,ఎంపీటీసీ కమల,వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మండల నేతలు జగబంధు,భాగత్‌రామ్‌లు లబ్బూరు పీహెచ్‌సీకి వెళ్లి వలంటీర్‌ను పరామర్శించారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

క్షయ నివారణకు చర్యలు

- క్షయ నివారణ విభాగం రాష్ట్ర నోడల్ అధికారి రమేష్


జి.మాడుగులలో పీహెచ్‌సీలో వివరాలు తెలుసుకుంటున్న రమేష్

చింతపల్లి రూరల్: మన్యంలో క్షయ వ్యాధి నివారణకు పూర్తి స్థాయి చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని లోతుగెడ్డ పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీ పరిధిలో క్షయ రోగుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో వారం రోజుల పాటు జలుబు,దగ్గు జ్వరంతో బాధ పడే వారిని గుర్తించి ఉమ్మి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు నిర్ధారణ అయితే వారికి అవగాహన కల్పించి మందులు పంపిణీ చేయాలని సూచించారు. గ్రామాల్లో ఆశ కార్యకర్తలతో ప్రతీరోజు మందులు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులు ధూమ, మద్యపానానికి దూరంగా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించి పూర్తి స్థాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు, లోతుగెడ్డ వైద్యాధికారి లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: స్థానిక పీహెచ్‌సీని మంగళవారం క్షయ నివారణ విభాగం జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ రమేష్ సందర్శించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల వివరాలను ఆయన వైద్యాధికారి శశికాంత్ నుంచి తెలుసుకున్నారు. మందులు, ఓపీ తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపును సందర్శించారు. రోగుల వివరాలు, అందిస్తున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీటీసీవో డాక్టర్ విశ్వేశ్వరనాయుడు, ఆరోగ్య విస్తరణ అధికారి నడికట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ చలానాపై విజిలెన్స్ డీఎఫ్‌వో విచారణ


నకిలీ చలానాను చూపుతున్న విజిలెన్సు డీఎఫ్‌వో

రాజవొమ్మంగి: కలప అక్రమరవాణాలో వెలుగు చూసిన నకిలీ చలానాపై విజిలెన్సు డీఎఫ్‌వో ఎం.రవిశంకర్ శర్మ మంగళవారం స్థానిక అటవీక్షేత్ర కార్యాలయంలో విచారణ జరిపారు. అడ్డతీగల మండలం కల్లుమామిడి నుంచి వ్యాన్‌లో గతనెల 27వ తేదీన కలపను తరలించారు. ఈ వాహనాన్ని చీడిగుమ్మల చెక్‌పోస్టు వద్ద సిబ్బంది తనిఖీ చేసి చలానా ఉందని విడిచిపెట్టారు. ఆ కలప వాహనం తుని చేరుకోగా అక్కడ చెక్‌పోస్టులో కూడా అటవీ సిబ్బంది తనిఖీ చేశారు. వాహనదారుడు ఇచ్చిన చలానా నకిలీది అని గుర్తించారు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో విజిలెన్సు డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ స్పందించారు. సమగ్ర విచారణ చేపట్టారు. నకిలీ చలానా ఇచ్చిన వారు ఎవరనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఇకపై అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే..

- డీటీసీ రాజారత్నం

గోపాలపట్నం : మరో రెండు నెలల్లో రవాణా శాఖలో అన్ని సేవలు ఆన్‌లైన్‌లో జరుగుతాయని డీటీసీ రాజారత్నం పేర్కొన్నారు. గంభీరంలో నిర్మాణంలో ఉన్న అత్యాధునిక డ్రైవింగ్ టెస్ట్, ఆటో మేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్లు మరో రెండు నెలల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. వీటి ద్వారా పూర్తి పారదర్శకతతో పౌర సేవలు అందుతాయని చెప్పారు. ఇన్‌స్పెక్షన్ సర్టిఫికేషన్ కేంద్రాన్ని రూ.16.5 కోట్లతో రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఇది పూర్తయితే 12 రకాల పరీక్షలు పూర్తి యంత్రాల ద్వారా జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలు ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఈ విధమైన ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షా కేంద్రం రాష్ట్రంలో మొదటిసారిగా ఇక్కడ నిర్మాణం జరుగుతోందన్నారు.

సీసీ కెమెరాలు, సెన్సార్లు

ఆటో మేటెడ్ వెహికల్ డ్రైవింగ్ ట్రాక్‌లో సీసీ కెమెరాలు, సెన్సార్లు ఏర్పాటు చేశారు. టెస్ట్‌కు హాజరైన వ్యక్తి ఈ ట్రాక్ గుండా ఏవిధంగా డ్రైవ్ చేస్తున్నాడో పూర్తి స్థాయిలో రికార్డు చేస్తుంది. వాహన తనిఖీదారుల ప్రమేయం లేకుండా కంప్యూటరే పరీక్షిస్తుంది. ఈ పరీక్షలో పాసయితే లైసెన్స్ మంజూరవుతుంది. లేని పక్షంలో తిరిగి పరీక్షలకు హాజరు కావలసిందే. దీంతో డ్రైవింగ్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని డీటీసీ రాజారత్నం తెలిపారు.

రవాణా శాఖలో వివిధ సేవలకు htpps:// aprtacitizen. epragathi. org/ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే వినియోగదారులు దగ్గర్లో ఉన్న సీఎస్‌సీ సెంటర్ల ద్వారా కూడా సేవలు పొందవచ్చని రాజారత్నం తెలిపారు.

కేజీహెచ్‌కు మరో పది మహా ప్రస్థానం వాహనాలు



మహారాణిపేట: కింగ్ జార్జ్ ఆస్పత్రికి మరో పది మహా ప్రస్థానం వాహనాలు సమకూరనున్నాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన వారిని సొంత గ్రామాలకు తరలించడానికి మహా ప్రస్థానం వాహనాలను ఉపయోగిస్తున్నారు. కేజీహెచ్‌లో ప్రస్తుతం ఏడు వాహనాలు మాత్రమే ఉన్నాయి. ఇవి సరిపోకపోవడం లేదని భావించిన కలెక్టర్ ఎ.మల్లికార్జున మరో పది వాహనాల కోసం ప్రయత్నించారు. హెచ్‌పీసీఎల్ సీఎస్ఆర్ నిధుల ద్వారా వీటిని సమకూర్చేందుకు ముందుకొచ్చింది. దీంతో కొనుగోలుకు టెండర్లు పిలిచారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వారిని మహాప్రస్థానం వాహనాల ద్వారా తరలిస్తుంటారు. రోజుకు సరాసరి పది నుంచి 15 మృతదేహాలను వివిధ ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంది. జనవరిలో 380, ఫిబ్రవరిలో 400, మార్చిలో 410, ఏప్రిల్‌లో 428 మృతదేహాలను కేజీహెచ్ మహాప్రస్థానం వాహనాల ద్వారా తరలించారు.

సీఎస్ఆర్ఎంవో కార్యాలయంలో సంప్రదించాలి



మహా ప్రస్థానం వాహనాలు కావాల్సిన వారు సీఎస్ఆర్ఎంవోను సంప్రదించాలి. పూర్తి వివరాలతో దరఖాస్తు పూర్తి చేసి కార్యాలయంలో అందజేయాలి. దరఖాస్తు పరిశీలించిన తరువాత మహాప్రస్థానం వాహనాలను కేటాయిస్తాం. ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.

–డాక్టర్ వాసుదేవ, సీఎస్ఆర్ఎంవో, కేజీహెచ్

డీఎస్పీ, పీపీలకు అభినందన

- పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు
- లైంగిక దాడులకు పాల్పడే వారికి గుణపాఠం
- అనకాపల్లి ఎస్పీ కేవీ మురళీకృష్ణ


పీపీ కృష్ణకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి టౌన్: లైంగిక దాడులకు పాల్పడే వారికి గుణపాఠం చెప్పాలని, పోక్సో కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పడం ఆనందంగా ఉందని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో చిన్నారిపై అత్యాచారం జరిపిన వ్యక్తికి జిల్లా కోర్టు కఠిన కారాగార శిక్ష విధించిన నేపథ్యంలో ఎస్పీ మంగళవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసిన స్థానిక దిశ డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు, అతని బృందంతోపాటు న్యాయస్థానంలో వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.కృష్ణలకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

బాధిత తల్లిదండ్రుల ధైర్యం గొప్పది

బాధిత బాలిక తల్లిదండ్రులు, ఇతర సాక్షులు ధైర్యంగా ముందుకొచ్చి కోర్టు రావడం అభినందనీయమని ఎస్పీ చెప్పారు. ఇలాంటి తప్పులు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడాలన్నారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాల వల్లనే నిందితునికి కఠిన శిక్ష పడిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.కృష్ణ చెప్పారు.

దిశ చట్టంపై మరింత గౌరవం

దిశ చట్టంపై గౌరవం పెరిగిందని బాధిత తల్లి అంటున్నారు. మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులను గమనించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశ చట్టాన్ని అమలు చేసి మహిళలకు శ్రీరామరక్షగా నిలిచారని తెలిపారు. తన కుమార్తెకు జరిగిన అవమానానికి దిశ చట్టం గట్టి గుణపాఠం చెప్పిందన్నారు.

దాకమర్రిలో సంపూర్ణేష్‌బాబు సందడి


విద్యార్థులతో సంపూర్ణేష్‌బాబు

కొమ్మాది(విశాఖ) : తరగపువలస దాకమర్రిలోని ఓ కళాశాలలో మంగళవారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. నటుడు సంపూర్ణేష్‌బాబు, హీరోయిన్ మంత్ర, ప్రతికథానాయకుడు అమిత్ నటిస్తున్న ఓ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఆర్కే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమాకు దర్శకుడిగా వెంకట్, నిర్మాతగా రాజ్‌కుమార్, ప్రొడక్షన్ మేనేజర్లుగా లీలా ప్రసాద్, రాము వ్యవహరిస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
Flat No. 122, Single Bed Room Flat, Kurmannapalem, VUDA Phase IV Layout for Sale Please Contact. 7799700999. [V-10599]

PLOT FOR SALE
5 లక్షలకే 111 గజాలు గ్రేటర్ విశాఖ మున్సిపాల్టి 77వ వార్డు. వెంటనే ఇల్లు కట్టుకొనేల 166, 200 గజాలు బిట్లు 40 కలవు. EMI కలదు. ఫోన్ : 73864 14017 [V-6609]

Services

BUSINESS OFFER
ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384. [H-797632]

CHANGE OF NAME
I Pathina Charan Kumar S/o Pathina Neelaiah R/o Door No-2-12, S.C Colony Near Durga Lamma Tample, Endada, Visakha Patnam (Rural), Visakhapatnam, Andhra Pradesh 530045. Have changed my name to Patina Charan Kumar for all the purposes. [DA-34268]

GOLD LOANS
లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

క్రిమిసంహారక మందులు వాడకుండా, గోఆధారిత సేద్యం చేసి పండించిన ఆర్గానిక్ మామిడిపండ్ల కొరకు సంప్రదించండి. RTC ద్వారా బల్క్ లేదా రిటైల్‌గా పంపగలము. ఫోన్ : 91004 73472 [V-1895]

OLD AGE HOME
Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794528]

Wanted

సంపన్నుల ఇళ్ల వద్దే ఉంటూ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. శాలరీ:14-20K, వసతి + భోజనం, VJA ✆ 94942 25282, 72070 72559 [B-085]

ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-1152540]

విశాఖ సిటీలో HB కాలనీ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. జీతం రూ. 13,500/- PF & ESI సంప్రదించండి. ✆ 70939 31732 [B-1165727]

మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్రః 7989951063 [G-786358]

HPCL కంపెనీ నందు విశాఖపట్నం సిటీలో సర్వే చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: వీక్లీ పేమెంట్+కమీషన్ బేసిక్, ఫోన్: 90109 55341 [V-794557]

రెడీమేడ్ షాపులో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. జీతం : 12,000/- + కమీషన్ + 4 రోజులు = 15,000/- పవన్, 5వ లైన్, ద్వారకానగర్, వైజాగ్-16, సంప్ర॥ 94408 02452, 94408 02456 [V-920]

Wanted Teachers to teach Higher classes for English, Physics, Maths, PRAGATHI EM School, Duvvada, Sector-1. Ph : 98490 19234, 98665 16115 [V- 6138]

వైజాగ్ ఎండాడ దగ్గర అపార్ట్‌మెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ కావలెను. వయస్సు 55 వరకు, జీతం 12 వేలు. ఫోన్ : 97051 56333, 97051 56111 [V-1896]

ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీజిల్లాలో అభివృద్ధి చేయగలిగేవారు కావలెను. Mega Group Man Power & Security Conact 70326 10569, 70931 25169. [NA-5620]

హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899 [HA-206]

Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 7207833091. [T-774045]

ప్రముఖ బ్యాంక్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్, 26 Days, Sal+PF, ESI+Incentives. ప్రదేశం: మధురవాడ, టౌన్ కొత్తరోడ్డు, పెదవాల్తేరు (నైట్). ✆ 89857 49622 [B-170]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FOR SALE
ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 43-40-41, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్‌రోడ్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016
స్థిర ఆస్తులు అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(అనుబంధం - IV-A) (నియమావళి యొక్క రూలు 8 (6) చూడండి)
[illegible] తేది. 29.08.2022న [illegible] రూ.3,57,97,868/- [illegible] 08.07.2023న [illegible] రిజర్వు ధర రూ.44,36,000/- [illegible] రూ.8,87,200/- (20%) [illegible] షెడ్యూలు నెం. 1: [illegible] విలువ: రూ.24,36,000/- షెడ్యూలు నెం.2: [illegible] విలువ: రూ.20,00,000/- [illegible] అధీకృత అధికారి
తేది: 24-05-2023 స్థలం: విశాఖపట్నం [illegible] మొబైల్ నెం. 9849981254